www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 29 ఫిబ్రవరి 2024
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు


మాట్లాడుతున్న మేయర్

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ:నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజనుల్లో అభివృద్ధి పనులతో పాటు మౌలిక వసతులు ప్రణాళికాబద్ధంగా నిర్వహించేలా నూతన బడ్జెట్ రూపొందించామని కార్పొరేషన్ మేయర్ పొట్లూరి స్రవంతి పేర్కొన్నారు. నగర పాలక సంస్థ సర్వసభ్య బడ్జెట్ సమావేశాన్ని కార్పొరేషన్ కార్యాలయంలోని డాక్టర్. ఎ.పి.జె. అబ్దుల్ కలామ్ కౌన్సిల్ సమావేశ మందిరంలో బుధవారం ఆమె అధ్యక్షతన 2023-24 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో డిప్యూటీ మేయర్ ఖలీల్ అహ్మద్, వివిధ డివిజనుల కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, కమిషనర్ వికాస్ మర్మత్, నగర పాలక సంస్థ అన్ని విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

వైసిపికి మరో షాక్..!

..డిప్యూటీ మేయర్ రాజీనామా
..'మాగుంట' కుటుంబం గుడ్‌బై
..'వేమిరెడ్డి' వెనుక క్యూ కడుతోన్న నేతలు

వైసిపికి దెబ్బమీద దెబ్బ తగులుతోంది. గతంలో ముగ్గురు ఎంఎల్ఎలు పార్టీకి దూరమైన విషయం తెలిసిందే. ఇటీవల ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి రాజీనామా చేయడంతో వైసిపికి బిగ్ షాక్‌గా చెప్పొచ్చు. వైసిపికి రాజీనామా చేసిన వారంతా టిడిపి గూటికి చేరుతున్నారు. టిడిపి నేతలు కుయ్యో, మొర్రో అంటున్నారు. నాలుగేళ్ల తమ పార్టీని వెంటపెట్టుకుంటే ఇప్పుడు వైసిపి నేతలు చేరి పోతు న్నారంటూ గగ్గోలు పెడుతున్నారు. జిల్లాలో బలమైన రాజకీయ కుటుంబంగా ఉన్న మాగుంట శ్రీనివాసులురెడ్డి బుధవారం వైసిపికి రాజీనామా చేశారు. డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్‌యాదవ్ ఆయనతోపాటు కార్పొరేటర్లు పార్టీకి గుడ్‌బై చెప్పారు. వలసలు కొనసాగుతూనే ఉన్నాయి. మార్చి 2న వీరంతా చంద్రబాబు నాయుడు సమక్షంలో టిడిపిలో చేరనున్నారు..


మాట్లాడుతున్న మాగుంట శ్రీనివాసులరెడ్డి


మాట్లాడుతున్న రూప్‌కుమార్

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

వైసిపి నేతల నిర్లక్ష్య ధోరణీ అప్పుడు ఆపార్టీ పుట్టి ముంచుతోంది. ఏడాది నుంచి వైసిపి నేతలు రాజీనామా చేసి టిడిపిలో చేరుతున్నారు. తాజాగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నిర్ణయంతో ఒక్కసారి వైసిపికి భారీ షాక్ తగిలింది. మార్చి 2న టిడిపిలో చేరుతున్నారు. జిల్లా వ్యాపితం టిడిపిలోకి వలసలు కొనసాగు తున్నాయి. బుధవారం డిప్యూ టీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ మరో ఐదుగురు కార్పొ రేటర్లు రాజీనామా చేశారు. నెల్లూరు నగరంలో ఈ నిర్ణయం టిడిపికి కొంత బలం చేకూర్చుతుంది. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోనూ పెద్దఎత్తున వలసలు వస్తున్నారు. కోడూరు కమలాకర్‌రెడ్డి తోపాటు ప్రతి రోజూ నియోజకవర్గం నుంచి వస్తున్నారు. కోవూరు నియోజకవర్గంలోనూ ఎర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, జొన్నవాడ కామాక్షి దేవాలయ మాజీ ఛైర్మన్, తదితరులు వేమిరెడ్డి వెంట నడవనున్నారు. ఉదయగిరి, కందుకూరు, కావలి, సర్వేపల్లి జిల్లా మొత్తం వేమిరెడ్డి తన హవా కొనసాగిస్తున్నారు వైసిపి ఓటమి చెందుతుందనే కొందరు ముందు జాగ్రత్తలు తీసుకుం టున్నారు. టిడిపిలోకి నేరుగా వెళుతున్నామని చెప్పకుండా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నడుస్తున్నామని చెబుతున్నారు. వలసలు వరుస కడుతుండడంతో టిడిపి నేతల్లో ఆందోళన నెలకొం టుంది. నాలుగున్నర సంవత్సరాలు పార్టీ కోసం పనిచేస్తే ఇప్పుడు వైసిపి నేతలు వచ్చి మాకు పోటీ అవుతున్నారని తలలు పట్టుకుంటున్నారు.

'మాగుంట' వైసిపికి గుడ్‌బై

వైసిపిలో కీలకంగా ఉండి, ఒంగోలు ఎంపిగా ఉన్న మాగుంట శ్రీనివాసులురెడ్డి ఆపార్టీకి రాజీనామా చేశారు. బుధవారం ఒంగోలులో మీడియా సమావేశం ఏర్పాటు చేసి తన రాజీనామా ప్రకటిం చారు. జిల్లాలోని రాజకీయ కటుం బాల్లో మాగుంట ఒక్కటి. గతంలో మాగుంట సుబ్బరామిరెడ్డి నెల్లూరు రాజకీయాల్లో కీలకంగా వ్యవహరించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎంపిగా పనిచేశారు. ఆయన మరణం అనంతరం ఆయన సతీమణి పార్వతమ్మ కావలి ఎంఎల్‌ఎగా పనిచేశారు. మాగుంట శ్రీనివా సులురెడ్డి ప్రస్తుతం ఒంగోలు ఎంపిగా ఉన్నారు వైసిపితో విభేదించి పార్టీకి దూరమయ్యారు. ఆయన కుమారుడు మాగుంట రాఘవరెడ్డిని టిడిపి ఒంగోలు ఎంపి అభ్యర్థిగా పోటీచేయనున్నారు. మాగుంట ప్రభావం జిల్లాలోని పలు నియోజక వర్గాల్లో ఉంది. ఈ పరిణామాలతో వైసిపి నేతల్లో ఆందోళన నెలకొంది. ఏ ఒక్క నాయకుడూ నోరు మెదపడం లేదు.


మాట్లాడుతున్న సెట్నెల్ విభాగం అధికారి వై.వెంకటయ్య

శాస్త్ర విజ్ఞాన ప్రాముఖ్యతపై అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు

విద్యార్థిని విద్యార్థులకు చదువుతోపాటు శాస్త్ర విజ్ఞాన ప్రాముఖ్యతపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సెట్నెల్ విభాగం ముఖ్యకార్యనిర్వహణాధికారి వై.వెంకటయ్య పేర్కొన్నారు. బుధవారం డికెడబ్ల్యు కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం-2024 కార్యక్రమాన్ని జిల్లా యువజన సంక్షేమ శాఖ, సెట్నెల్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన భారతీయ భౌతిక శాస్త్రవేత్త సర్ సి.వి.రామన్ చేసిన పరిశోధనల ప్రాముఖ్యతను గురించి విద్యార్థులకు వివరించారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఏడాది ఒక నినాదం ప్రభుత్వం విడుదల చేస్తుందని, అందులో భాగంగా ఈ ఏడాది 'వికసిత భారత్ సాధనకు స్వదేశి సాంకేతిక' అన్న నినాదాన్ని ప్రకటించిందన్నారు. సైకాలజిస్ట్ డాక్టరు సురేష్‌బాబు, మాట్లాడుతూ దేశ ప్రజల దైనందిన జీవితాల్లో శాస్త్ర విజ్ఞాన ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డికె కళాశాల సైన్స్ విభాగం హెడ్‌ఓడి భహుగుణ, రసాయన శాస్త్ర జూనియర్ లెక్చరర్ పి.ఉషామాదవి, సెట్నెల్ మేనేజర్ బి.శ్రీనివాసరావు, సూపరింటెండెంట్ మహ్మద్ గయాస్ అహ్మద్, కళాశాల, సెట్నెల్ సిబ్బంది పాల్గొన్నారు.

బడ్జెట్ ఘనం..సమస్యలు పదిలం..

-స్పందనలో ఫిర్యాదు చేసినా స్పందన కరువు


సభకు హాజరైన కార్పొరేటర్లు

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ: నెల్లూరు కార్పొరేషన్ బడ్జెట్ ఘనంగా ఉంది. నగరపాలక ప్రజలకు సమస్యలు తీరక నరకయాతన చెందుతున్నారు. ప్రభుత్వ స్థలం, కాలువలు కబ్జా అవుతున్నాయని అనేకసార్లు స్పందనలో ఫిర్యాదు చేసిన స్పందన కరువు. నగరంలో దోమలు వీరవిహారం చేస్తూ ప్రజలను పీడిస్తున్న నివారణ చర్యలు శూన్యం. ఆవులు, కుక్కలకు చర్మ వ్యాధులు సోకి అవి ప్రజల్లో తిరుగుతున్న వాటికి చికిత్స అందించే నాధుడే కరువయ్యారు. సచివాలయాలు ఉన్న సిబ్బంది మాత్రం లేకపోవడంతో ప్రజల సమస్యలు తీరడం లేదు. పైగా విఆర్వోలు ప్రతి పనికీ చేతివాటం ప్రదర్శిస్తున్న ఎవరికి చెప్పుకోవాలో అయోమయ పరిస్థితి. ప్రజల సమస్యలు తీర్చలేక పోవడంతో వారి మధ్య తిరగాలంటేనే సిగ్గుగా ఉందని కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టి ఎక్కడ ఖర్చు చేస్తున్నారో ప్రజలకు వివరించాలి. పట్టణ సుందరీకరణ జరుగు తుందని బోర్డులు వెలిశాయని ఏ ప్రాంతంలో సుందరీకరణ పనులు జరుగుతున్నాయో తెలపాలని వివిధ డివిజన్ల కార్పొరేటర్లు ధ్వజమెత్తారు. నెల్లూరు కార్పొరేషన్ కార్యాలయంలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం కౌన్సిల్ సమావేశంలో బుధవారం మేయర్ స్రవంతి అధ్యక్షతన 2023 -24 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ సమావేశం జరిగింది. ప్రభుత్వ స్థలం ఆక్రమణలకు గురవుతుందని స్పందనలో ఫిర్యాదు చేసిన లెటర్ ప్యాడ్ లోని కాగితాలు అయిపోతున్నాయి. స్పందన కరువని 35వ డివిజన్ కార్పొరేటర్ అశ్విని సంక్రాంతి ధ్వజమెత్తారు. పారిశుధ్య వాహనం మరమ్మతులకు రావడంతో మరో వాహనం పంపమని నెలల తరబడి చెబుతున్న పట్టించుకోవడంలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా కార్పొరేటర్లకు ఇచ్చే గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు.కరెంటు తీగలు వేలాడుతూ ప్రమాదంగా ఉన్నాయని సంబంధిత అధికారులకు తెలిపిన నిర్లక్ష్యంగా సమాధానం చెబుతూ పరిష్కారం చూపలేదని ఎనిమిదవ డివిజన్ కార్పొరేటర్ కామాక్షి దేవి తెలిపారు. 47 వ డివిజన్ కార్పొరేటర్ పి. రామకష్ణ తెలిపారు. ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ చొరవతో పలు ఆసుపత్రిలో చికిత్స అందించామన్నారు. కార్పొరేషన్ కు ఎన్ని నిధులు వస్తున్నాయి, ఎంత ఖర్చు చేస్తున్నారో ప్రజలకు వివరించాలన్నారు. హెల్త్ సెక్షన్లో సిబ్బంది ఎంతమంది పనిచేస్తున్నారు, ఎక్కడెక్కడ ఉన్నారు, ఎంత జీతాలు అందిస్తున్నారో తెలపాలన్నారు. కుక్కల బెడద అధికంగా ఉందని, దోమల నివారణకు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. మిగతా డివిజన్లో కార్పొరేటర్లు సమస్యలను ఏకరకు పెట్టారు.

సామాన్యునికి సీటు

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కుల మతాలకు అతీతంగా సామాన్య మనిషికి ఎమ్మెల్యే సీటు అవకాశం కల్పించారని కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ప్రస్తుత ఎమ్మెల్యే అభ్యర్థి మహమ్మద్ ఖలీల్ అహ్మద్ తెలిపారు. కార్పొరేటర్ లందరూ సహకరించి గెలుపుకు బాటలు వేసి జగనన్నకు గెలుపును బహుమతిగా అందించాలని ఆయన కోరారు.

దుమ్మా కొట్టిన కార్పొరేటర్లు..

2023 ,-24 బడ్జెట్ సమావేశాలకు వివిధ డివిజన్ల కార్పొరేటర్లు దుమ్మా కొట్టారు. సమావేశాలకు వచ్చినా ఒరిగింది ఏమీ లేదని అనుకున్నారో లేక మరో కారణమో తెలియదు గాని దాదాపు చాలామంది హాజరు కాలేదు.

టిడిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజలకు టిడ్కో ఇల్లు ఇవ్వకుండా మోసం చేసిందని టిడిపి అధికారంలోకి రాగానే పొంగూరు నారాయణ పేదలందరికీ ఇళ్లు ఇస్తారని ఆయన కుమార్తె డాక్టర్ పొంగూరు సింధూర పేర్కొన్నారు. నగరంలోని 45,47 డివిజన్లలో బుధవారం పర్యటించారు. ముందుగా ఆమెకి స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు.

ఘనంగా సైన్స్ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-నెల్లూరు

సైన్సు ప్రదర్శనతో విద్యార్థుల్లో ఆసక్తి కలిగిస్తుందని, సైన్స్ శాస్త్రంలేని ప్రపంచాన్ని మనం ఊహించలేమని మండల విద్యాశాఖ అధికారి భిక్షాలు పిలుపు నిచ్చారు. బుధవారం బుజ బుజ నెల్లూరు ప్రాంతంలోని శేషు ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ఆవరణంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, శేషు ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ సంయుక్త ఆధ్వర్యంలో సైన్స్ ఫెయిర్ ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనను మండల విద్యాశాఖ అధికారి బిక్షాలు ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచం అభివద్ధి పదంలో ముందుకు దూసుకుపోతుందన్నారు. పదిమంది చేయాల్సిన పనిని ఒకయంత్రం క్షణాల్లో చేస్తూ, యావత్ ప్రపంచాన్ని అరచేతిలో చూడగలుగు తున్నామన్నారు. ప్రతి విషయానికి, విజయానికి సైన్సు అభివద్ధి కారణమన్నారు.కార్యక్రమంలో హెచ్.పి జిల్లా గౌరవాధ్యక్షులు అనుముల జయప్రకాష్ , పి.హెచ్.పి జిల్లా అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్ , పి.హెచ్.పి జిల్లా కోశాధికారి దేవరకొండ శ్రీనివాసులు, స్కూల్ కరస్పాండెంట్ బోనబోయిన ఆదిశేషు, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.


సిద్ధార్థలో

ప్రజాశక్తి-కందుకూరు: సిద్ధార్థ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో సిద్ధార్థ ఉన్నత విద్యాసంస్థల కరస్పాండెంట్ రామారావు మాట్లాడారు.

టిఆర్‌ఆర్‌లో

ప్రజాశక్తి-కందుకూరు: టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు.'ప్రపంచ సంక్షేమం కోసం ప్రపంచ సైన్స్' అనే థీమ్ తో ఈ ఏడాది జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రవికుమార్ విద్యార్థులను ఉద్దేశించి తెలిపారు. భారతీయ శాస్త్ర వేత్తల ఆవిష్కరణలు, పరిశోధనలు ప్రపంచం ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పరిష్కారం చూపిస్తోందని తెలిపారు. సైన్స్ ప్రాముఖ్యతను కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ నరేంద్ర తెలియజేశారు.కార్యక్రమంలో అధ్యాపకులు బి.కమల బాబు, డాక్టర్లు తిరుపతి స్వామి, అనూష, హనుమంతరావు, కె.శ్రీనివాసులు, జోనా ఫిలిప్‌లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కందుకూరు: మానవ జీవితంలో సైన్స్ ఎంతో కీలకమని ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు విప్రనారాయణ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు విప్రనారాయణ అధ్యక్షతన జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సివి రామన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో విప్రనారాయణ మాట్లాడుతూ మానవ జీవితంలో సైన్స్ ఎంతో కీలకమన్నారు. ఈ సమావేశానికి ఉపాధ్యాయులు సీనియర్ ఉపాధ్యాయులు మహల్యారావు, ఉపాధ్యాయులు మాధవరెడ్డి, సైన్సు ఉపాధ్యాయులు శ్రీనిధి, సందాని బాషా, సరస్వతి, కొండమ్మ, మురళీకష్ణ, తలపనేని శీను, తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


సివి రామన్‌కి నివాళులర్పిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: సైన్స్ తోనే మానవ మనుగడ ముడి పడి ఉందని విద్యాశాఖ అధికారి-2 డి. జయరామా నాయుడు పేర్కొ న్నారు. బుధవారం మండలంలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా సౌత్ ఆములూరు ప్రాథమి కొన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యా యులు షేక్. అహ్మద్ బాషా పర్యవేక్ష ణలో జరిగిన సైన్స్ దినోత్సవ వేడు కలకు ముఖ్య అతిధులుగా ఎంఇఒ జయరామ నాయుడు, సర్పంచ్ చెరుకూరు సరళలు హాజరయ్యారు.

ఆక్స్ ఫర్డ్ స్కూల్ లో

ప్రజాశక్తి-కందుకూరు:స్థానిక పామూరు రోడ్డు లో గల బిఆర్ ఆక్స్ ఫర్డ్ ఒలింపియాడ్ స్కూల్లో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల ఛైర్మన్ ఉన్నం భాస్కర రావు మాట్లాడారు.కార్యక్రమంలో కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కర రావు,బి.నరేంద్ర బాబు,పాఠశాల డీన్ రామారావు, ప్రిన్సిపల్స్ మల్లికార్జున,నజీర్,సునీత, తదితర ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

నారాయణలో

ప్రజాశక్తి-కందుకూరు:పట్టణం లోని నారాయణ ఇంగ్లీష్ మీడియం జాతీయ సైన్స్ దినోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ప్రకాశం జిల్లా నారాయణ పాఠశాల ఏజీఎం పెద్దిరెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక స్థాయి నుంచి హైస్కూల్ స్థాయి వరకు తమ ప్రాజెక్టు పనులను ఎంతో అత్యుత్సాహంగా తయారు చేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు తమ సజనాత్మకతను ఉపయోగించి ఎంతో అద్భుతమైన ప్రాజెక్టులను తయారు చేశారని అభినందించారు. ప్రాజెక్టుల ప్రదర్శనను వీక్షించుటకు విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో ఉత్సాహంతోటి పాఠశాలకు విచ్చేశారు. ఈ చాంప్స్ వైస్ ప్రిన్సిపల్ ఆశా క్రాంతి , ఈ చాంప్స్ ఇన్‌ఛార్జ్ గ్రేస్ మణి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

వైసిపి ప్రభుత్వం ఖర్చుపెట్టింది రూ.28,758 కోట్లే..!

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

: రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం ఐదేళ్లలో ఖర్చుచేసింది కేవలం రూ. 28,758 కోట్లు మాత్రమేనని ప్రజలను మోసం చేస్తూ రూ.1,84,567 కోట్లు ఖర్చు పెట్టామని ప్రకటన ఇవ్వడం పచ్చి మోసం, క్షమించరాని నేరమని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం నగరంలోని టిడిపి కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజల డబ్బుతో తప్పుడు ప్రకటనలు ఇవ్వడం వైసీపీ ప్రభుత్వానికి అలవాటుగా మారిందన్నారు. రైతుల ఖాతాల్లో రూ.2 వేలు జమ పేరుతో తప్పుడు లెక్కలతో అధికారిక ప్రకటన ఇవ్వడాన్ని ఖండిస్తున్నామన్నారు. అన్నపూర్ణ లాంటి ఆంధ్రప్రదేశ్ లో వ్యవసాయ శాఖను మూసేసిన ప్రభుత్వమిదిదన్నారు. 57 నెలల్లో రైతులకు ఒక లక్ష 84 వేల 567 కోట్లు అని సాయం చేశామని ప్రకటించుకోవడం పచ్చి మోసం చేస్తున్నారని విమర్శించారు. ధాన్యంతో పాటు ఇతర పంటల కొనుగోళ్ల నిమిత్తం 74 వేల కోట్లు రైతుల కోసం త్యాగం చేసినట్లు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. వడ్లు కొని డబ్బులు ఇవ్వడం సాయం అవుతుందా. చరిత్రలో ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి చూడలేదన్నారు. రైతుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎఫ్‌సిఐకి అమ్ముకున్నారా లేక నదుల్లో నిమజ్జనం చేశారా అన్నారు. కనీస మద్దతు ధరతో పంటలు కొనుగోలు చేయాలని చట్టమే చెబుతోందని, . దానిని ఉచిత సాయమంటారా అన్నారు. దొంగ పి.హెచ్.డి చేసిన కాకాణి గోవర్ధన్‌రెడ్డికి నకిలీ పత్రాలు, నకిలీ మద్యం లాంటివి అలవాటేనన్నారు ఇలాంటి దారుణమైన అబద్ధాలతో కూడిన ప్రకటనలు ఇస్తుంటే ఐఎఎస్ అధికారులు ఏం చేస్తున్నారన్నారు. విద్యుత్ శాఖకు ప్రత్యేక బడ్జెట్ కేటాయింపులు ఉండగా, వ్యవసాయ శాఖ లెక్కలో ఖర్చుచేసినట్టు చూపడం విడ్డూరంగా ఉందన్నారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి సోమిరెడ్డి

వైసిపికి బాధతోనే రాజీనామా చేస్తున్నా..!

డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

వైసిపి డిప్యూటీ మేయర్ ఆ పార్టీ సీనియర్ నేత రూప్ కుమార్ యాదవ్ రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. స్థానిక జేమ్స్ గార్డెన్‌లోని కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. గత 13 సంవత్సరాలుగా వైసిపిని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేశానన్నారు. ఇటీవల వైసిపిలో జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నానని తెలిపారు. వైసిపిని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు తన రక్తాన్ని చెమటగా మార్చి పనిచేశానన్నారు.వైసిపిని తమ సొంత పార్టీగా భావించామని, ప్రతిపక్షాలతో నిరంతరం పోరాటం చేశానన్నారు. మార్పు సహజం.. మార్పు అనివార్యమని కమ్యూనిస్టు సిద్ధాంతకర్త కార్ల్ మార్క్స్ ఎప్పుడో చెప్పారన్నారు. వైసిపి కోసం పునాదులుగా పనిచేస్తే గత ఒకటిన్నర సంవత్సరాలుగా కొన్ని రాజకీయ పరిస్థితులు తనను బాధ పెట్టాయన్నారు. వైసిపికి రాజీనామా చేయడం ఎంతో బాధాకరమైన విషయమన్నారు. రాజీనామా ప్రకటన చేస్తున్నప్పుడు ప్రకటించారు. తాను ఏ పార్టీలో చేరిది త్వరలో ప్రకటిస్తానని చెప్పారు.

'43వేల ఇళ్లు ఇస్తాం'

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ+ రాష్ట్రంలో అధికారం చేపట్టేది తెలుగుదేశం - జనసేన ఉమ్మడి ప్రభుత్వమేనని...నేను అధికారంలోకి రాగానే...43వేల ఇళ్లను నిరుపేదలకి అందించి తీరుతానని మాజీమంత్రి, నెల్లూరు సిటీ టీడీపీ అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ ప్రజలకి హామీ ఇచ్చారు. బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా... నెల్లూరు నగరం 4,47వ డివిజన్‌లో బుధవారం ఆయన పర్యటించారు. నారాయణకి తెలుగు తమ్ముళ్లు, స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు.


ప్రచారం చేస్తున్న మాజీ మంత్రి నారాయణ

రక్తదానం గొప్పది

ప్రజాశక్తి-కందుకూరు

ఖాదర్ బాషా అనే వ్యక్తికి ఒంగోలు కిమ్స్ హాస్పిటల్లో ఓపెన్ హార్ట్ సర్జరీ నిమిత్తం ఒ+పాజిటివ్ రక్తం 4 యూనిట్లు అవసరమైంది. ఆ గ్రూప్ రక్తం దొరకక ఇబ్బంది పడుతున్న విషయాన్ని ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ ఇన్‌ఛార్జి అయుబ్ ఖాన్ పఠాన్‌కి తెలియపరిచారు. వెంటనే స్పందించి ఫౌండేషన్ ప్రెసిడెంట్ సాజిద్, సభ్యుడు ఆషిక్ రక్తదానం చేయడానికి వెంటనే ముందుకొచ్చి బుధవారం ఒంగోలు కిమ్స్ కి వెళ్లి రక్తదానం చేసి తమ సామాజిక బాధ్యతని చాటుకొని ప్రాణదాతలుగా నిలిచి ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచారు.

ఘనంగా 44వ వార్షికోత్సవం

ప్రజాశక్తి-ఉలవపాడు

ఉలవపాడు జి.వి.ఎస్. ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉలవపాడులో 44వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు జరుపుకున్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. లక్ష్మీ సుధారాణి అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో అతిథులుగా బిట్స్ విద్యాసంస్థల (సి.ఎస్.పురం) అధినేత ఎం. శ్రీనివాసులు , డి.సి.ఆర్.ఎం విద్యా సంస్థల (ఇంకొల్లు) డైరెక్టర్ సిహెచ్. శ్రీధర రావు , ఆంధ్ర కేసరి విశ్వవిద్యా లయం ఫిజికల్ ఎడ్యుకేషన్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఐ. దేవి వరప్రసాద్ హాజరయ్యారు. కార్యక్రమంలో అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

భవన నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు కనిగిరి రోడ్ లో ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి గుడి వెనక భాగంలో నూతనంగా నిర్మిస్తున్న అన్న ప్రసాద వితరణ భవనానికి అనంత సాగరం వాస్తవ్యులు బైరపనేని. శ్రీనివాసరావు భార్య ధనమ్మ రూ. 25,000విరాళం అందించారు. కార్యక్రమంలో శ్రీ అయ్యప్ప సేవా సంఘం కమిటీ సభ్యులు కెసి వెంకటేశ్వర్లు, ఇస్కాల.వెంకట నరసింహ, నల్లబోతుల.మురళి, మాదాల వెంకటేశ్వర్లు, కాటా.చెంచురామయ్య, దాసరి. శ్రీనివాసులు, ఉన్నం.వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ బకాయిలు రాబట్టాలి


ప్రజాశక్తి-నెల్లూరు :జిల్లాలోని అన్ని పంచాయతీలకు ప్రభుత్వం15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేసిన నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి సెక్షన్ అధికారి గ్రామ పంచాయతీ సెక్రటరీని కలిసి విద్యుత్ బకా యిలు రాబట్టే ప్రయత్నం చేయాలని సూపరింటెం డింగ్ ఇంజినీర్ వి.విజయన్ పిలుపు నిచ్చారు. బుధవారం విద్యుత్తు భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రతి పంచాయతీ ఏప్రిల్ 2023 నుంచి జనవరి 2024 విద్యుత్తు బకాయిలకు సంబంధించి ఇప్పటికే నోటీసులు అందజేశామన్నారు. ఈ బకాయిలకు సంబందించిన పూర్తి వివరాలతో ఫిబ్రవరి 24వ తేదిన ఆర్‌ఓసి నెం.4010/2023-ఏ2 మెమోరాండం ఆయా కార్యాలయాలకు పంపించామన్నారు.ఈ మెమొరండంలో జిల్లా పంచాయతీ అధికారి ప్రతి ఒక్క పంచాయతీకి వారు విద్యుత్ బకాయిలు చెల్లించి సంస్థ అభివృద్ధికి తోడ్పాటునందించాలని జిల్లా పంచాయతీ అధికారిని కోరామన్నారు. జిల్లా పంచాయతీ అధికారి వెంటనే స్పందించి తక్షణమే విద్యుత్తు బిల్లుల చెలంపులు చేయాలంటూ ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు.



రైతు బాగుంటేనే రాష్ట్రం సుభిక్షం

-ప్రజాశక్తి-నెల్లూరు

రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని, వ్యవసాయ రంగంలో విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన ఘనత సిఎం వైఎస్ జగ న్మోహన్‌రెడ్డికే దక్కుతుందని జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్ బాబు రెడ్డి పేర్కొన్నారు.బుధవారం ఉద యం వైఎస్‌ఆర్ రైతు భరోసా -పిఎం కిసాన్ 5వ ఏడాది,3వ విడత నిధులను, సున్నా వడ్డీ పంట రుణాల నిధులను తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుంచి సిఎం విడుదల చేశారు. వర్చువల్ పద్ధతిలో ఈ కార్యక్రమానికి కలెక్టరేట్ నుంచి కలెక్టర్ ఎం హరి నారా యణన్, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 5వ ఏడాది 3వ విడత 2,20,749 మంది రైతన్నలకు రూ. 45.28 కోట్లను,లక్ష లోపు పంట రుణా లు పొంది సకాలంలో చెల్లించిన 17631 మంది రైతన్నలకు సున్నావడ్డీ నగదు రూ. 3.88 కోట్ల నగదును అన్నదాతల బ్యాంకు ఖాతా లకు బదిలీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్ బాబురెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం లో వ్యవసాయ, అనుబంధ రంగాలకు అతి కీలకమైన పథకం రైతు భరోసా పథకమన్నారు.పంట పండించే సమయంలో వ్యవసాయ ఖర్చులకు పెట్టుబడి సాయంగా రైతులకు ఉపయోగపడేలా ప్రభుత్వం రైతు భరోసా - పిఎం కిసాన్ నగదు అందజేస్తుందన్నారు. విత్తనం నాటడం నుంచి ధాన్యం అమ్ముకునే వరకు ప్రతి అడుగులోనూ అన్నదాతకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు.గత ప్రభుత్వం వ్యవసాయాన్ని దండగ అని చెబితే, ప్రస్తుతం ముఖ్యమంత్రి వ్యవసాయాన్ని ఒక పండగలా మార్చి చూపించారన్నారు. . అనంతరం జిల్లాలో రైతులకు సంబంధించిన రైతు భరోసా, సున్నా వడ్డీ నిధుల విడుదల నమూనా చెక్కులను రైతులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి, వ్యవసాయ శాఖ అధికారులు నర్సోజి రావు, ఎం శేషగిరి, శ్రీనివాసరావు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



చెక్కును చూపిస్తున్న దొడ్డంరెడ్డి

సమర్థవంతంగా విధులు నిర్వహించాలి

ప్రజాశక్తి-నెల్లూరు

త్వరలో జరగనున్న 2024 సార్వత్రిక ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసేందుకు ఎన్నికల అధికారులు, సిబ్బంది సమర్థవంతంగా తమ విధులను నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం. హరి నారాయణన్ పిలుపు నిచ్చారు. బుధవారం సాయంత్రం నగరంలోని వెంకటేశ్వర కస్తూర్బ కళాక్షేత్రంలో ఎన్నికల నిర్వహ ణపై మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ , ఎలక్షన్ ఎక్స్పెండి చర్ పై అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వ హించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సార్వత్రిక ఎన్నికల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎన్నికల సిబ్బంది విధులు, బాధ్యతలపై ఎన్నికల విధులు కేటాయించిన పలురకాల బందాలకు నుడా విసి బాపిరెడ్డి, డిప్యూటీ సిఇఒ చిరంజీవి, ఆడిట్ ఆఫీసర్ తిరుపతయ్య, ఎన్ ఐసి అధికారి సురేష్ శిక్షణ ఇచ్చారు. శిక్షణా కార్యక్రమం అనంత రం కలెక్టర్ ఎం .హరి నారాయణన్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో ఎన్నికల నియమావళిని అమ లు చేయడం, అభ్యర్థుల ఖర్చు వివరాలు నమోదు చేయడం చాలా కీలకమైన అంశాలుగా పేర్కొన్నా రు. ఎటువంటి పొరపాట్లు లేకుండా ప్రశాంతంగా పోలింగ్ ను నిర్వహించడంలో పోలింగ్ అధికారుల పాత్ర ఎంతో కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వికాస్, ఎఎస్‌పి సౌజన్య, డిఆర్‌ఒ లవన్న, కందుకూరు సబ్ కలెక్టర్ విద్యాధరి, ట్రైనీ కలెక్టర్ సంజనా సింహ, ఆత్మకూరు ఆర్‌డిఒ మధులత, రిటర్నింగ్ అధికారులు, ప్రిసైడింగ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ హరినారాయణన్

టిడిపిలోకి పలువురు చేరిక

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ: టిడిపి పైన రోజురోజుకు ప్రజల్లో నమ్మకం కలుగుతుందని దీంతో టిడిపిలోకి వైసీపీ నేతలు చేరుతూ గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 32వ డివిజన్ కు చెందిన సులేమాన్ వారి మిత్రబృందం బుధవారం రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

ఉపాధ్యాయులకు ఎంఇఒ అభినందనలు



ప్రజాశక్తి-ఉదయగిరి : జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా పలురకాల నమూనాలను చేసిన విద్యార్థులను ప్రోత్సహించిన ఉపాధ్యాయులను ఎంఇఒ షేక్ మస్తాన్ వలి అభినందించారు. మండలంలో పలు పాఠశాలలను ఆయన సందర్శించి దాసరపల్లి ప్రాథమికోన్నత పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులు తయారుచేసిన సైన్సుకు సంబంధించిన నమూనాలను ఆయన పరిశీలిస్తూ విజ్ఞానానికి సంబంధించిన నమూనాలను తయారుచేసినటువంటి విద్యార్థులను వారికి సహకరించిన ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. అలాగే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి ప్రతిరోజు మెనూ ప్రకారం రుచి సూచికరంగా భోజనం తయారు చేయాలని నిర్వాహకులకు సూచనలు చేశారు. అనంతరం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా పాఠశాల సైన్స్ ప్రదర్శనలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి పాఠశాల ఉపాధ్యాయులు సర్టిఫికెట్లను ఎంఇఒ అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సావిరా బేగం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష'తో వైద్యసేవలు



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : జగనన్న ఆరోగ్య సురక్ష పేదప్రజలకు వరం లాంటిదని ఆ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా అన్నారు. బుధవారం ఆత్మకూరు పట్టణంలోని జగనన్న ఆరోగ్య సురక్ష – 2 కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరుఅర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నెల్లూరుపాలెం సచివాలయానికి గాను బస్టాండ్ దగ్గర ఉన్న పట్టణ పిహెచ్‌సి వద్ద వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో 439 మందికి షుగర్, బిపి, ఇతర వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆత్మకూరు అర్బన్ పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆస్మా, పర్యవేక్షకులు ఎస్.సుధాకర్, సిహెచ్‌ఒ యు.పార్వతి, ఎంపిహెచ్‌ఇఒ (ఎఫ్), యుపిహెచ్‌సి సిబ్బంది, ఎఎన్‌ఎంలు, ఆశావర్కర్లు, మున్సిపల్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో ఎరువులు



ప్రజాశక్తి-ఉదయగిరి : గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాల్లో ఎరువులను రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంచాలని ఏపి మార్క్‌ఫెడ్ డిఎం ఎస్.పవన్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని అప్పసముద్రం, బండగానిపల్లి, జి.చెరువుపల్లి గుడినరవ, నేలటూరు రైతు భరోసా కేంద్రాల్లో ఎరువుల నిల్వలు ఆయన తనిఖీ చేశారు. నిల్వలు ఉన్న ఎరువుల నగదు జమ చేయడం జరిగిందా.. లేదా.. అని రికార్డులను పరిశీలించారు. ఎరువులు లేని రైతు భరోసా కేంద్రాలలో ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచాలని రైతులకు కావాల్సిన ఎరువులను తమకు తక్షణమే తెలియజేయాలని వెంటనే ఆర్‌బికెలకు పంపించామన్నారు. ముందుగా వ్యవసాయ శాఖ ఎడిఎ కార్యాలయాన్ని తనిఖీ చేసి కలిగిరి, ఉదయగిరిలో రైతు పండించిన శనగల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం సూచించిన గిట్టుబాటు ధరతో రైతుల నుండి కొనుగోలు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏపి మార్క్‌ఫెడ్ టెక్నికల్ అసిస్టెంట్ రమేష్, మండల వ్యవసాయ అధికారి ఆంజనేయులు నాయక్, గ్రామస్థాయి వ్యవసాయ ఉద్యాన సహాయకులు పాల్గొన్నారు.

బ్యాంక్ మేనేజర్‌కు ఘన సన్మానం

ప్రజాశక్తి కోవూరు : పొదుపు గ్రూపుల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించి, బ్యాంకు ద్వారా రుణాలు అందించి మహిళల ఆర్థిక స్థితిని మెరుగు పరిచేలా తోడ్పాటు అందిస్తున్న ఎస్‌బిఐ ఎడిబి మేనేజర్ కె.మధురిమను బుధవారం స్థానిక సంఘమిత్ర కార్యాలయ సమావేశ మందిరంలో సంఘమిత్ర ఏరియా కోఆర్డినేటర్ లలిత పర్యవేక్షణలో పొదుపు గ్రూపు అధ్యక్షులు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మధురిమ బ్యాంక్ మేనేజర్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి గ్రూపుల అభివృద్ధిపై ప్రత్యేక చొరవ తీసుకోవడమే కాకుండా వారి ఆర్థిక అభివృద్ధిని పెంపొందించుకోవాడినికి పెద్దఎత్తున రుణాలు అందిస్తున్నారని తెలిపారు. ఆమెను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎపిఎం వెంకటస్వామి, సంఘమిత్ర అధ్యక్షురాలు సుగుణమ్మ, కార్యదర్శి ధనమ్మ, వెలుగు సీసీలు రాంబాబు, వసంత, సౌరీ, పద్మ, తదితరులు ఉన్నారు.

నూతన దంపతులకు ఎంఎల్‌ఎ ఆశీర్వాదం



ప్రజాశక్తి - ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని శ్రీధర్ గార్డెన్స్‌లో బుధవారం జరిగిన వివాహ వేడుకలకు ఆత్మకూరు ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. ఎఎస్‌పేట మండలం దూబగుంట వైసిపి నాయకులు చిలుకూరు ఆనంద్ రెడ్డి, పద్మల కుమార్తె హరితారెడ్డి వివాహం ఆత్మకూరు మున్సిపాలిటీ పంటవీధికి చెందిన చింతలపల్లి మస్తాన్ రెడ్డి, లక్ష్మిల పుత్రుడు సుజిత్ రెడ్డిల వివాహం ఆత్మకూరు శ్రీధర్ గార్డెన్స్‌లో జరగడంతో వివాహ వేడుకలకు ఎంఎల్‌ఎ మేకపాటి నాయకులు, కార్యకర్తలతో హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి కుటుంబసభ్యులకు శుభాభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, పట్టణ వైసిపి అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, నోటి వినయ్ కుమార్ రెడ్డి, యానాది రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నిందితులపై చర్యలు తీసుకోవాలి



ప్రజాశక్తి-కావలి : కావలి నియోజకవర్గంలో టిడిపి ఎంఎల్‌ఎ అభ్యర్థిగా పోటీ చేసే కావ్య క్రిష్ణారెడ్డి విజయం సాధిస్తారనే అక్కసుతో, ఓర్వలేక పాతూరులో అభిమానులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను కొంతమంది నిందితులు చించివేశారని వారిపై చర్యలు తీసుకోవాలని టిడిపి నేతలు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంగళవారం అర్ధరాత్రి సమయంలో దాదాపు 25 ఫ్లెక్సీలను చింపివేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశాంతమైన పాతూరులో ఇలాంటి ఘటనలు గతంలో చోటు చేసుకోలేదని,వైసిపి నాయకులు ఎప్పుడు ఫ్లెక్సీలు కట్టుకున్నా, ఎవరూ అడ్డు చెప్పలేదన్నారు. పాతూరు నుండి టిడిపిలోకి చేరికలు భారీగా జరుగుతుండటంతో తట్టుకోలేక, వారి ఓటమిని జీర్ణించుకోలేక ఇలాంటి దుర్మార్గాలకు పాల్పడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు చిలకపాటి శ్రీనివాసులు, జనిగర్ల మనోహర్ యాదవ్, బొంతా సాయి, మద్దూరు కృష్ణ, చిలకపాటి శేషయ్య, చల్లా అఖిల్, మద్దూరు శ్రావణ్, మధు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కందుకూరులో అడుగుపెట్టిన 'బుర్రా'

- మాచవరం వెళ్లి మహీధర్ రెడ్డితో భేటి

ప్రజాశక్తి-కందుకూరు


కనిగిరి ఎంఎల్‌ఎ
బుర్రా మధుసూదన్ యాదవ్

కందుకూరు శాసనసభ నియోజకవర్గ వైసిపి సమన్వయకర్తగా నియమితులైన బుర్రా మధుసూదన్ యాదవ్ బుధవారం సాయంత్రం కందుకూరు వచ్చారు. మండలంలోని మాచవరంలో ఉన్న శాసనసభ్యుడు మానుగుంట మహీధర్ రెడ్డి ఇంటికి వెళ్లారు. ఆ ఇద్దరు నేతలు గంటకు పైగా మాట్లాడుకున్నారు. వివరాలు తెలియదు. బుర్రా మధుసూదన్ యాదవ్ ఇప్పుడు కనిగిరి శాసనసభ్యుడిగా ఉన్నారు. కందుకూరు నియోజకవర్గాన్ని ఈసారి యాదవ సామాజిక వర్గానికి కేటాయించాలని భావించిన వైసిపి అధిష్టానం నెల రోజుల క్రితమే బుర్రా మధుసూదన్ యాదవను ఇక్కడి నుంచి పోటీ చేయాలని కోరారు. అప్పుడు కందుకూరు బరిలోకి దిగడానికి బుర్రా ఇష్టపడలేదు. ఈ నేపథ్యంలోనే వైసిపి అధిష్టానం అరవింద యాదవ్‌ను కందుకూరు నియోజకవర్గం సమన్వయ కర్తగా నియమించింది. రాజకీయాల్లోకి రావడానికి వాళ్ల అత్తింటి వారు ఒప్పుకోలేదు. దాంతో వైసిపి అధిష్టానం మంగళవారం సాయంత్రం బుర్రా మధుసూదన్ యాదవ్‌ను తాడేపల్లికి పిలిపించి మాట్లాడింది. అధిష్టానం ఆదేశాల మేరకు కందుకూరు బరి నుంచి ఎన్నికల్లో పోటీ చేయడానికి బుర్రా మధుసూదన్ యాదవ్ సిద్ధపడ్డారు. వైయస్సార్ కాంగ్రెస్ నుంచి అధికారిక ప్రకటనకు ముందుగానే ప్రస్తుత శాసనసభ్యుడు మానుగుంట మహీధర్ రెడ్డిని కలవాలని బుర్రా మధుసూదన్ యాదవ్ భావించారు. ఎన్నికల బరిలో మహీధర్ రెడ్డి అండదండలను కోరడానికి మధుసూదన్ యాదవ్ మాచవరం వెళ్లారు.

హామీలను అమలు చేయాలని వినతి

ప్రజాశక్తి-కావలి రూరల్


నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

మున్సిపల్ కార్మికులు వారి డిమాండ్ల పరిష్కారం కోసం డిసెంబర్ – జనవరి నెలలో 16 రోజులు సమ్మె చేపట్టగా రాష్ట్ర ప్రభుత్వం చర్చలకు పిలిచి అనేక డిమాండ్ల పరిష్కారానికి హామీలు ఇచ్చిందని, ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ బుధవారం మున్సిపల్ కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వద్ద నుండి ప్రదర్శనగా బయల్దేరి మున్సిపల్ కార్యాలయానికి చేరుకొని అక్కడ కొంతసేపు ధర్నా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్‌కు అర్జీనిచ్చారు. ఈ ధర్నాలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.పెంచల నరసయ్య పాల్గొని మాట్లాడుతూ 2023 డిసెంబర్ నెలలో సమ్మె ప్రారంభించి 16రోజులు సమ్మె కొనసాగించామని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చర్చలకు పిలిచి అనేక హామీలను ఇచ్చిందని హామీలకు సంబంధించిన అన్ని జిఒలను ఇప్పటికీ ఇవ్వలేదని, రెండు జిఒలు మాత్రమే ఇచ్చి మిగతా ప్రధానమైన జిఒలను నేటికీ ఇవ్వలేదని, ఇది చాలా దుర్మార్గమన్నారు. మున్సిపల్ కార్మికులు డిమాండ్ల పరిష్కారం కోసం సమ్మె కొనసాగిస్తే అమలు చేస్తామని ప్రభుత్వం హామీనిచ్చి ఇప్పటికే అమలు చేయలేదని ముఖ్యంగా రూ.21వేలు ఒకేసారి జీతం చెల్లిస్తామని, రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్స్ మట్టి ఖర్చులు డైలీ కార్మికులను అవుట్ సోర్సింగ్‌లో చేర్చడం సమ్మె కాలం జీతం ఇస్తామని పండుగ అడ్వాన్స్ వెయ్యి రూపాయలు ఇస్తామని, సంక్షేమ పథకాలు కొనసాగిస్తామని ఇంకా మరికొన్ని డిమాండ్లు పరిష్కారం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీనిచ్చిందన్నారు. ఇప్పటికీ పరిష్కారం కాకపోవడంతో ఈ ఆందోళన చేపట్టామని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సమ్మె కాలంలో ఇచ్చిన హామీలన్నింటికీ సంబంధించిన జిఒలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేయాలని చూస్తే మరో పోరాటాన్ని కొనసాగిస్తామని ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య, వై.కృష్ణమోహన్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు తురక సీనయ్య, కె.క్రాంతికుమార్, ఒంగోలు రమేష్, శివ కోటయ్య, కె.బాబు, మహిళా నాయకులు పల్లెపాటి అనిత, కె.రాజేశ్వరీ, లేటి రాజ్యలక్ష్మి, చేవూరు సునీత, గద్దె రాగమ్మ, నారాయణమ్మ, కార్మికులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు


పర్యటిస్తున్న మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-ఉదయగిరి : అర్హులందరికీ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు అందుతాయని నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని కొండాయపాలెం పంచాయతీలో మండల కన్వీనర్ ఒబుల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన విజయసంకల్ప యాత్రను పంచాయతీలో ప్రతి గ్రామంలోని గడపగడప తిరుగుతూ ప్రభుత్వ పథకాలు ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డిని గెలిపించుకుంటే భవిష్యత్తు మనదవుతుందని ఉందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రతి సంక్షేమ పథకాలు అమలు చేసిన ముఖ్యమంత్రి దేశంలో ఎక్కడా లేరని సచివాలయంతో గ్రామాలలోని ఇంటి చెంతకు పరిపాలన తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి దే అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు సమానంగా అందించిన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందని, ఇలాంటి ముఖ్యమంత్రిని మళ్లీ గెలిపించాలని, నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే సిఎంగా జగన్‌మోహన్ రెడ్డిని, ఎంఎల్‌ఎగా తనను గెలిపించాలని పంచాయతీ ప్రజలను కోరారు. రాష్ట్ర సాహిత్య అకాడమీ డైరెక్టర్ అక్కి భాస్కర్ రెడ్డి, జిల్లా వక్ఫ్‌బోర్డ్ డైరెక్టర్ గడియాల్లి ఎస్దాని, సీనియర్ నాయకులు శ్రీనివాసులు రెడ్డి, ఎంపిటిసి గొల్లపల్లి తిరుపతయ్య, ఉపసర్పంచ్ ముర్తుజా హుస్సేన్, మాజీ సర్పంచ్ అక్కుల రెడ్డి, వెంగల్ రెడ్డి, ఎస్‌సిసెల్ నాయకులు గద్దం హజరత్తయ్య, పెంచలయ్య పాల్గొన్నారు.

ఆయుర్వేద వైద్యసేవలను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-కోవూరు : ప్రాచీన కాలం నుంచి ఎన్నో రుగ్మతలను, రోగాలను నయం చేసే మందులు కేవలం ఆయుర్వేదంలోనే ఉన్నాయని, వీటిని ప్రజలు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని ఆయుర్వేదిక్ వైద్యులు గంగాధర్ అన్నారు. కోవూరులోని ఆయుర్వేదిక్ వైద్యశాలలో బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఆయుర్వేదంలో అనేక దీర్ఘకాలిక రోగాలను నయం చేసే సరైన చికిత్స, మందులు ఉన్నాయన్నారు.

పలుచోట్ల సైన్స్ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో బుధవారం రెడ్‌క్రాస్ భవనంలో సైన్స్ దినోత్సవ సంబరాలను అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు అధ్యక్షతన జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్ సర్. సి.వి. రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథిలుగా విచ్చేసిన డాక్టర్ నలిని పద్మ, డాక్టర్ ఆనంద్ కుమార్‌లు మాట్లాడుతూ గత 15 రోజుల నుండి జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో వ్యాసరచన, వకృత్వం, చిత్రలేఖనం, సందేశాత్మక పాటలు, నృత్యాలు, క్విజ్, వైజ్ఞానిక ప్రదర్శన (సైన్స్ ఎగ్జిబిషన్) నిర్వహించారని తెలిపారు. విజేతలైన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేసినట్లు తెలియజేశారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జరిగిన సైన్స్ వారోత్సవాలు విద్యార్థులు, సామాన్య ప్రజానీకంలో శాస్త్ర విజ్ఞాన ప్రచారం, శాస్త్రీయ ఆలోచన దృక్పథాన్ని పెంపొందించడానికి, మూఢ విశ్వాసాలను చాంధస్స భావాలను అరికట్టడానికి ఏ కొద్దిమందికో పరిమితమైన శాస్త్ర విజ్ఞాన ఫలితాలను సామాన్య ప్రజలకు కూడా అందేటట్లు చేయడమే లక్ష్యమని తెలియజేశారు. కార్యక్రమంలో వేదిక ప్రధాన కార్యదర్శి గాదిరెడ్డి.హరినాథ్, కోశాధికారి టి.సుబ్బరామశర్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, మాజీ జె.వి.వి. జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్.జిలాని బాషా, జెవివి జిల్లా కార్యదర్శి వేములపాటి మాధవ, జిల్లా నాయకులు పాపిశెట్టి. జానకిరామ్, ఉపాధ్యక్షులు జి.కళ్యాణి, కె.హరినారపరెడ్డి, సంయుక్త కార్యదర్శులు సిహెచ్.శారద, షేక్.ఖాదర్ భాషా, శ్రీకర్ల.వెంకయ్య, కార్యవర్గ సభ్యులు ఎస్.స్వర్ణలత, సి.కల్లయ్య, ఎం.వి.ఎన్. ప్రసాద్ రావు, కె.జాన్, రమణ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : వరికుంటపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇన్‌ఛార్జి హెచ్‌ఎం వేణుగోపాలరావు ఆధ్వర్యంలో బుధవారం జాతీయ సైన్స్ డే దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఇన్‌ఛార్జి హెచ్‌ఎం మాట్లాడుతూ సివి రామన్‌కు నోబెల్ బహుమతి వచ్చిన సందర్భంగా ప్రతి ఏడాది ఫిబ్రవరి 28న సైన్స్ డే జరుపుకుంటామన్నారు. విద్యార్థులు సైన్స్ సబ్జెక్టుపై ఎక్కువ ప్రాధాన్యం చూపాలన్నారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మౌలాలి, వెంగయ్య, ఉప్పు కొండయ్య, సుభద్రత, సుజాత, జయశ్రీ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : కావలి వి.ఎస్.యు. పి.జి. కళాశాలలోని డాక్టర్ ఎం.సుశీల అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ జూవాలజీ, ఎన్‌ఎస్‌ఎస్ పిఒ ఆధ్వర్యంలో బుధవారం ఎన్.ఎస్.ఎస్.యూనిట్–1, యూనిట్ –2 సంయుక్తంగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి.హెచ్ శ్రీనివాసరావు, డాక్టర్ పి.శ్రీనివాసరావు ఎన్.ఎస్.ఎస్. పి.ఒ, బోటనీ అధ్యాపకురాలు డాక్టర్ పి.ఉమామహేశ్వరి, గణితశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ పి.వి.ప్రసాదరావు, డాక్టర్ భరతకుమార్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని సైన్స్ ప్రాముఖ్యత, సైన్స్ దినోత్సవం విశిష్టతను తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా సైన్స్ విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి, విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

ప్రజాశక్తి-అల్లూరు : మండల కేంద్రమైన అల్లూరులో జాతీయ సైన్స్‌దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పంచాయతీ కార్యదర్శుల వరప్రసాద్, ఎస్ఐ శ్రీనివాసులు రెడ్డి పాల్గొని పిల్లలందరినీ పలకరిస్తూ వారు చేసిన ప్రయోగాలు నమూనా ప్రాజెక్టులు పరీక్షించి అభినందించారు. పాఠశాల కరస్పాండెంట్ వరప్రసాద్‌ని, ఎస్ఐ శ్రీనివాసులు రెడ్డిని శాలువాతో సత్కరించారు. పాఠశాల కరస్పాండెంట్ వంశీ, టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు : నోబెల్ బహుమతి గ్రహీత మేడం క్యూరీని విద్యార్థినులు ఆదర్శంగా తీసుకుని శాస్త్రవేత్తలుగా తయారు కావాలని పచ్చిపాల రామనాథమ్మ ఎడ్యుకేషనల్ ట్రస్టు కార్యదర్శి డాక్టర్ పచ్చిపాల మల్లికార్జున్‌రెడ్డి తెలిపారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ పాఠశాల ప్రాంగణంలో బుధవారం సైన్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. డాక్టర్ ఎం.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పాథమిక దశ నుంచి ప్రతి విద్యార్థి బాల శాస్త్రవేత్తగా తయారు కావాల్సిన అవసరం ఉందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి పలు సూచనలు చేశారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. అంతకముందు సర్ సి.వి.రామన్ చిత్రపటానికి ఘననివాళులర్పించారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం కడనూతల గ్రామంలోని రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా బుధవారం సైన్స్ ఎక్స్‌పో 2024 పేరుతో చంద్రశేఖర్ వెంకట రామన్ ఎఫెక్ట్‌ను కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వి.ఎన్ రెడ్డి తెలిపారు. బెస్ట్ ప్రాజెక్టులను ఎంపిక చేసి ఎంపికైన వారికి నగదు బహుమతులు కూడా అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎఒ ఆర్‌వి రమణారెడ్డి, సైన్స్ ఎక్స్‌పో అధ్యక్షులు డాక్టర్ సత్యనారాయణ రెడ్డి, కన్వీనర్ కె.జగదీష్, పాత బిట్రగుంట హైస్కూల్ ఉపాధ్యాయులు వి.కళ్యాణ్ కుమార్, ఎం.సదాశివ కుమార్, చంద్రశేఖరపురం ఏకలవ్య మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ విష్ణుప్రియ, గ్రీష్మ, కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు ఎస్.దినేష్ కుమార్, జలదంకి హై స్కూల్ సిహెచ్ దయాకర్, ఆర్‌ఎస్‌ఆర్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపల్ చంద్రజ్యోతి, ఎం.కళ్యాణి, ఎ.నాగమణి, అన్నిశాఖల అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ ఎమ్ వి రమణయ్య

ప్రజాశక్తి-సంగంలోని స్థానిక జెడ్‌పి హై స్కూల్‌లో ప్రాధానోపాధ్యాయులు బుజ్జయ్య జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సైన్స్ దినోత్సవంలో భాగంగా విద్యార్థులు పలు సైన్స్ ప్రయోగాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నెల్లూరు రామచంద్రారెడ్డి ప్రజా వైద్యశాల ప్రముఖ డాక్టర్ ఎమ్ వి రమణయ్య, జనవిజ్ఞాన వేదిక సభ్యులు పాల్గొని విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ప్రయోగాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటుచేసిన సైన్స్ ప్రయోగాలను వారు ఆసక్తికరంగా తిలకించారు. అనంతరం మూఢ నమ్మకాలు పోగొట్టడానికి పలు ప్రదర్శనలు ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. మంచి ప్రయోగాలు ప్రదర్శించిన పలువురు విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. సమాజ అభివృద్ధికి సైన్స్ ఎంతో అవసరమన్నారు. విద్యార్థులు తప్పనిసరిగా సైన్స్‌పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మూఢ నమ్మకాలకు దూరంగా ఉండాలని తెలియజేశారు. కార్యక్రమంలో సర్ సి వి రామన్ సైన్స్ సెంటర్ కన్వీనర్ కామయ్య, ఆర్‌డబ్ల్యుఎస్ టెక్నికల్ ఆఫీసర్ కృష్ణారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : విజ్ఞాన శాస్త్రంతోనే వికసిత భారత్ సాధ్యమని ఎంఇఒలు ఎం.దిలీప్‌కుమార్, పి.వి.రత్నం అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం మండలంలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో బుధవారం జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రామన్ ఎఫెక్ట్ ఆవిష్కర్త సర్ సి.వి.రామన్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. రామచంద్రాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో జీవశాస్త్ర ఉపాధ్యాయులు బ్రహ్మారెడ్డి పర్యవేక్షణలో విజ్ఞాన శాస్త్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ గ్రూపు సభ్యులు గండికోట సుధీర్ కుమార్, ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు టి.శ్రీనివాసన్, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు కనకదుర్గ, జ్యోతి, స్వరూప, ప్రసన్న లక్ష్మి, రమాదేవి, సుబ్బరత్నమ్మ, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : విద్యార్థులు భావిభారత శాస్త్రవేత్తలుగా తయారు కావాలని విద్యార్థులందరూ భావి భారత శాస్త్రవేత్తలుగా ఎదగాలని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని అనంతలక్ష్మి పేర్కొన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో సర్ సి.వి.రామన్ రామన్ ఎఫెక్ట్ కనుగొన్న రోజును పురస్కరించుకుని సి.వి.రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయిని మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని భావిభారత పౌరులుగా ఎదగాలని సూచించారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలన్నారు. శాస్త్రవేత్తలను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలన్నారు. విద్యార్థులు సైన్స్ పరికరాలను తయారు చేశారు. సైన్స్ పరికరాలు తయారు చేయడంలో ప్రతిభ చూపిన బాలబాలికలకు బహుమతులు ప్రదానం చేశారు. ప్రధానోపాధ్యాయిని అనంతలక్ష్మి, సైన్సు ఉపాధ్యాయులు ప్రమీలమ్మ, బిసి పెంచలయ్య, లక్ష్మీ కుమారి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-దగదర్తి : మండల పరిధిలోని నారాయణపురం ఆఫ్ దామవరం ప్రాథమికోన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా బుధవారం సైన్స్ ఉత్సవాల్లో భాగంగా పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గంటా శ్రీనివాసులు సైన్స్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. పాఠశాలలోని ఎగ్జిబిట్స్‌ను తిలకించేందుకు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. అనంతరం జరిగిన సమావేశంలో సైన్స్ ఉపాధ్యాయులు నాగిరెడ్డి మాట్లాడుతూ సైన్స్ దినోత్సవం అనేది ఎందుకు జరుపుకుంటున్నారో, ఆరోజు ప్రాముఖ్యత ఏమిటో వివరంగా తెలియజేశారు. రామన్ ఎఫెక్ట్‌ను కనుగొన్న రోజుగా, ఆరోజున జాతీయ సైన్స్ దినోత్సవంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నాటి నుంచి ప్రతి సంవత్సరం వేడుకలు జరుగుతున్నాయన్నారు. అనంతరం జరిగిన పోటీలలో గెలుపొందిన వారికి ప్రధానోపాధ్యాయుల వారు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పి వి మల్లికార్జునరావు, శిరీష పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూర్ అర్బన్ : సైన్సే నా మతం.. జీవితాంతం దానినే ఆరాధి స్తానని చెప్పిన విజ్ఞాన గని సర్ సివి రామన్ అని జెవివి సీనియర్ నాయకులు మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ షేక్.సంధాని పేర్కొన్నారు. పట్టణంలోని బిసి బాలికల వసతి గృహంలో సైన్స్ దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. క్విజ్ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ముందుగా సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జెవివి అధ్యక్షులు వంటేరు మల్లికార్జున, ప్రధాన కార్యదర్శి మురళి, జిల్లా నాయకులు హరికృష్ణ, గద్దర్ బాబు, రెడ్‌కార్డ్ చైర్మన్ సాదిక్ హుస్సేన్ పాల్గొన్నారు.



క్రీడాకారుడికి 'బొమ్మిరెడ్డి' సన్మానం



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆంధ్రప్రదేశ్‌కు జాతీయస్థాయిలో పెన్‌కాక్ గేమ్‌లో గోల్డ్‌మెడల్ సాధించిన ఆత్మకూరు ఎసిఎస్‌ఆర్ కాలనీకి చెందిన పి.సాయి కిరణ్‌ను బుధవారం డాక్టర్ బిఎస్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొమ్మిరెడ్డి తారక్‌నాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా తారకనాథ్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు వాసి పి.సాయికిరణ్ అనే క్రీడాకారుడు మహారాష్ట్రలోని నాందేడ్‌లో ఇటీవల జరిగిన జాతీయస్థాయి పెన్‌కాక్ సిలాట్ ఛాంపియన్ షిప్‌లో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల క్రీడాకారులలో పోటీపడి ప్రథమ స్థానంలో బంగారు పతకం ఆనందంగా ఉందన్నారు. ఇటువంటి మంచి క్రీడాకారులకు ఎప్పటి మాదిరిగానే భవిష్యత్తులో కూడా తన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. విశ్రాంతి ఉపాధ్యాయులు సాధిక్ హుస్సేన్, ఒంటేరు మల్లికార్జున తదితరులున్నారు.

టిడిపిలో పలువురు చేరికలు



ప్రజాశక్తి-కావలి : పట్టణంలోని 36వ వార్డు పెంకుల ఫ్యాక్టరీ కాలనీ నుండి పలువురు వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడి టిడిపిలో బుధవారం చేరారు. వైసిపి మహిళా నేత కొట్లూరి జయలక్ష్మి ఆధ్వర్యంలో పలువురు టిడిపిలో చేరారు. కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కావలి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. 36వ వార్డు అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తానని ఆయన హామీనిచ్చారు.

టైలర్‌ల సమస్యలు పరిష్కరిస్తా..

ప్రజాశక్తి-కావలి


మాట్లాడుతున్న కావ్య క్రిష్ణారెడ్డి

నియోజవర్గంలోని టైలర్ల సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని కావలి టిడిపి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి పేర్కొన్నారు. కావలి టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన 31వ టైలర్స్ డే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కావలి పట్టణంలోని ఎవిఎస్ కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న క్రిష్ణారెడ్డికి టైలర్స్ అసోసియేషన్ నాయకులు శాలువాలు, బొకేలతో సత్కరించారు. పుట్టిన వ్యక్తి నుండి చనిపోయే వ్యక్తి వరకు టైలర్స్‌తోనే పని ఉంటుందన్నారు. అందమైన ఆకృతిలో వస్త్రాన్ని కుట్టి, అందరి మన్ననలు పొందుతున్న టైలర్స్ అనేక కష్టాలు ఎదుర్కొంటున్నారని, టైలర్స్ సమస్యల గళాన్ని అసెంబ్లీలో వినిపించే అవకాశాన్ని కావలి టైలర్స్ అసోసియేషన్, కావలి ప్రజలుకల్పించాలన్నారు. ఎంఎల్‌ఎగా గెలిచిన ఆరు నెలల్లోనే టైలర్ల కమ్యూనిటీ హాల్ కోసం స్థలం ఇస్తానని, భవన నిర్మాణం కొరకు సహకారం అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో కావలి పట్టణ టిడిపి అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, కావలి నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు గుంటుపల్లి రాజ్‌కుమార్ చౌదరి, టైలర్స్ అసోసియేషన్ నేతలు, టైలర్లు పాల్గొన్నారు.

బాబు రాజేంద్రప్రసాద్‌కు ఘన నివాళులు

ప్రజాశక్తి-విడవలూరు

స్వాతంత్ర్య సమరయోధులు, భారత మొట్టమొదటి రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్ వర్ధంతి సందర్భంగా పాఠశాలలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. రామన్ ఎఫెక్ట్ ప్రపంచానికి తెలియజేసిన రోజు సందర్భంగా సర్. సి.వి. రామన్గా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్, వావిళ్ల, హెచ్ఎం వై.చెంచురామయ్య, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినులతో ఐబి టీమ్ సభ్యులు

కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఐబి టీమ్ సందర్శన

ప్రజాశక్తి-మర్రిపాడు

రాబోయే విద్యాసంవత్సరం నుంచి రాష్ట్రంలో 'ఇంటర్నేషనల్ బాకలారియేట్' సిలబస్ ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో రాష్ట్ర పాఠశాలల ప్రస్తుత స్థితిగతులపై అధ్యయనం చేయడానికి ఎస్‌సిఇఆర్‌టి ఆధ్వర్యంలో ఫారెన్ ఐ.బి.టీమ్ సభ్యులు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికోన్నత పాఠశాలలో బుధవారం సందర్శించారు. పాఠశాలకు విచ్చేసిన బృంద సభ్యులకు పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు సాదర స్వాగత సత్కారాలు చేశారు. ఈ సందర్భంగా వారు పాఠశాలలోని విద్యార్థులకు అందుతున్న విద్యా నైపుణ్యాలు, విద్యా సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. కార్యక్రమంలో బృంద సభ్యులు ఇంగ్లండ్‌కు చెందిన ఎరిక్‌బాబర్, అమెరికాకు చెందిన వెండీ గ్రీన్, ఎస్.సి.ఇ.ఆర్.టీ ప్రతినిధులు గిరిబాబు యాదవ్, డిసిఇబి సెక్రటరీ రామ్ కుమార్, ఎంఇఒ–2 ధనలక్ష్మి, కస్తూర్బా గాంధీ బాలికోన్నత పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మీదేవి, ఎంఆర్‌జి రాజేంద్రకుమార్, సిఎంఆర్‌టి కస్తూరయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

మెట్ట ప్రాంతానికి సోమశిల జలాలు

ప్రజాశక్తి-మర్రిపాడు : సోమశిల జలాలను హైలెవల్ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా మండల ప్రజానీకానికి తాగు, సాగునీరు అందించి ప్రాంతాలను సస్యశ్యామలం చేయడం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంకల్పమని, అది త్వరలో సాకారం కానుందని ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన ఏపిలగుంట, చిలకపాడు గ్రామాలలో విజయీభవయాత్రను నిర్వహించారు. గ్రామానికి వచ్చేసిన ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డికి స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ సోమశిల జలాలను నియోజకవర్గంలోని అనంత సాగరం, మర్రిపాడు మండలాలతో పాటు ఉదయగిరి నియోజకవర్గంలోని ఉదయగిరి, దుత్తలూరు, కలిగిరి తదితర ప్రాంతాలను కోనసీమను తలపించేలా బృహత్తర పథకాన్ని నాటి ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సంకల్పించారన్నారు. తన తండ్రి మాజీ పార్లమెంట్ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి మెట్ట ప్రాంతాలను అభివృద్ధి చేయాలనే సంకల్పం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ద్వారా సాకారం కానుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపారన్నారు. చిలకపాడు, ఏపిలగుంట గ్రామాలలో సంక్షేమాభివృద్ధి రూ.11.86 కోట్లు సంక్షేమాభివృద్ధి కోసం నిధులు విడుదల చేసినట్లు వివరించారు. ఇందులో నేరుగా లబ్ధిదారుని ఖాతాకు రూ.9.21 కోట్లు, నాన్ డిబిటి ద్వారా గ్రామాల అభివృద్ధికి రూ.2.65 కోట్లు అందజేశారని, అంతేకాక గడపగడపకు మన ప్రభుత్వం నిధుల ద్వారా సిసిరోడ్లు, సైడ్ డ్రెయిన్ల నిర్మాణాలను చేపట్టారని వివరించారు. గత ఐదు సంవత్సరాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతి గ్రామానికి అందచేసిన సంక్షేమాన్ని తెలియజేస్తున్నామని, అదే విధంగా రానున్న ఐదేళ్ల కాలంలో గ్రామంలో అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ఇప్పటికే ప్రణాళికలను సిద్ధం చేసి గ్రామ నడిబొడ్డులోనే ఫ్లెక్సీ ఏర్పాటు చేయడం జరిగిందని, వాటన్నింటినీ తప్పకుండా పూర్తి చేస్తామన్నారు. కులమతాలకు అతీతంగా అర్హత ఉంటే మన ప్రభుత్వం నుంచి సంక్షేమం అందుతుందని, అదే ప్రతిపక్ష పార్టీ ప్రభుత్వంలో వారి నాయకుడికి విధేయులుగా ఉండాలని, సంక్షేమ ప్రభుత్వానికే మద్దతు తెలపాలని, లేదంటే మళ్లీ మీ హక్కుల కోసం పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ప్రజా సంక్షేమ పాలనకు, పార్టీ పాలనకు ప్రజలే వ్యత్యాసాన్ని గమనించాలని, ప్రతి గడపకు సంక్షేమం చేరాలంటే సిఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రజలందరూ మళ్లీ ఆశీర్వదించాలని కోరారు. అంతకు ముందుగా ఏపిలగుంట గ్రామంలో నూతనంగా నిర్మించిన సిసిరోడ్లు, సైడ్ కాలువ నిర్మాణాలను ప్రారంభించారు. అనంతరం చిలకపాడు గ్రామంలో బల్ మిల్క్ సెంటర్ నిర్మాణం పూర్తి కావడంతో దానిని ప్రారంభోత్సవం నిర్వహించారు. అనంతరం నూతనంగా నిర్మించనున్న సిసిరోడ్ల నిర్మాణాలతో పాటు వాటర్ ప్లాంట్‌కు శంకుస్థాపన కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో కన్వీనర్ సుబ్బిరెడ్డి, భీమవరం సొసైటీ చైర్మన్ మాధవరెడ్డి, జెసిఎస్ మండల కన్వీనర్ సిద్ధంరెడ్డి మోహన్ రెడ్డి, ఏపిలిగుంట, చిలకపాడు సర్పంచ్‌లు నారాయణ రెడ్డి, రమాదేవి మాజీ కన్వీనర్ శ్రీనివాసులు నాయుడు, ఎంపిటిసి హాజరత్ రెడ్డి, నాయకులు రసం రామకృష్ణారెడ్డి, సర్పంచ్‌లు పాల్గొన్నారు.


సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి

మొక్కుబడిగా సర్వసభ్య సమావేశం

- ప్రగతి నివేదికలు చదివి వినిపించిన అధికారులు
- సమస్యలు లేవనెత్తని సభ్యులు
- గంటలోనే ముగిసిన సమావేశం



మాట్లాడుతున్న ఎంపిడిఒ మనోహర్‌రాజు

ప్రజాశక్తి-మర్రిపాడు : స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం ఎంపిపి గంగవరపు లక్ష్మీదేవి అధ్యక్షతన జరిగిన సాధారణ మండల సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా సాగింది. కేవలం గంటలోనే జరిగిన ఈ సమావేశంలో అధికారులు కేవలం ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. సభ్యులు ఏ మాత్రం సమస్యలు లేవనెత్తకుండా ఉండిపోయారు. ఈ సమావేశంలో మండల వైద్యాధికారి డాక్టర్ గోపీనాథ్ మాట్లాడుతూ మండల ప్రజలకు విస్తృతంగా వైద్య సేవలు అందిస్తున్నామని తెలియజేశారు. మండల వ్యాప్తంగా జగనన్న సురక్ష కార్యక్రమంలో 20 క్యాంపులు నిర్వహించి పలు రకాల వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారన్నారు. మార్చి 3, 4, 5తేదీల్లో పల్స్ పోలియో కార్యక్రమం ఉంటుందని స్థానిక ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. 24గంటలూ ప్రజలకు అందుబాటులో ఉండి వైద్యసేవలు అందిస్తున్నట్లు వైద్యాధికారి తెలియజేశారు. నూతన ఆరోగ్యశ్రీ కార్డులు అందరికీ వచ్చి ఉన్నాయని, వాటిని తీసుకోవాలన్నారు. ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ రవితేజ మాట్లాడుతూ మండలంలో జలజీవన్ మిషన్ ద్వారా జరుగుతున్న పనులు 80శాతం పూర్తయ్యాయన్నారు. ఎంపి నిధుల ద్వారా 17పనులు రాగా 11పనులు పూర్తయ్యాయన్నారు. ఆర్ఒ ప్లాంట్లు మూడు మంజూరు కాగా రెండు చోట్ల నిర్మాణాలు జరుగుతున్నా యని తెలిపారు. మూడో ప్లాంట్ నిర్మాణం త్వరలో చేపడతున్నామన్నారు. ఉపాధి పనులు ఏప్రిల్ 1 నుండి ప్రారంభిస్తా మని ఎపిఒ వెంకట నారాయణ తెలియజేశారు. ప్రభుత్వం సన్నకారు రైతులకు తమ పొలాలలో స్థిరాస్తిగా పెంచుకునేందుకు నిమ్మ, మామిడి, సపోటా చెట్లను అందజేస్తుందని కావాల్సిన వారు సన్నకారు రైతు సర్టిఫికెట్, ఆధార్, బ్యాంకు అకౌంట్ ఇవ్వాలన్నారు. భూగర్భ జలాలు పెంచేందుకు రైతులు తమ పొలాల్లోని బోర్ల దగ్గర ఫారం పాండ్స్ ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వ సహకరిస్తుందని తెలియజేశారు. ఉపాధి పనికి వెళ్లే కూలీలు తప్పనిసరిగా జాబ్‌కార్డు కలిగి ఉండాలన్నారు. ఇటీవల రైతులకు 424 టన్నుల యూరియా, 153 క్వింటాళ్ల పిల్లి పెసర విత్తనాలను రైతులకు అందజేశామన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని నీటిసమస్యను ఎదుర్కొంటున్న గ్రామాలను గుర్తించి తమకు తెలియజేయాలని ఎంపిడిఒ మనోహర్ రాజు, గ్రామసర్పంచులు, పంచాయతీ కార్యదర్శులను కోరారు. మండల సర్వసభ్య సమావేశానికి పలువురు అధికారులు, కొందరు ప్రజాప్రతినిధులు గైర్హాజరయ్యారు. మండలంలో శిథిలావస్థకు చేరి పడిపోయే దశలో ఉన్న స్తంభాలను తొలగించి వాటి స్థానంలో 62 కొత్త కరెంటు స్తంభాలను ఏర్పాటు చేశామని విద్యుత్ ఎఇ తెలిపారు. భీమవరం సొసైటీ చైర్మన్ సోమల మాధవరెడ్డి, వైస్ ఎంపిపి కుంట సుశీలమ్మ, డిప్యూటీ తహశీల్దార్, ఎంఇఒ-2 ధనలక్ష్మి, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బిట్రగుంటలో సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-బిట్రగుంట

స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశాన్ని మండల అధ్యక్షురాలు మేకల సుజాత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జెడ్‌పిటిసి మద్దిబోయిన కీర్తన, ఎంపిడిఒ ప్రత్యేక అధికారి గోవిందరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఉన్న సమస్యలపై అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని ముందు కెళ్లేలా చర్యలు తీసుకుంటున్నా మని తెలిపారు. కార్యక్రమంలో ఎపిఎం నాగమణి, మండలంలోని సర్పంచులు, ఎంపిటిసిలు, వార్డు సభ్యులు, వైసిపి నాయకులు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

- ముగ్గురి అరెస్టు

ప్రజాశక్తి-సీతారామపురం : పేకాట స్థావరంపై దాడి చేయగా ముగ్గురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద స్వాధీనమైన నగదును సీజ్ చేశామని ఎస్ఐ పత్తిపాటి అనూష తెలిపారు. బుధవారం ఆమె వివరాలు తెలుపుతూ సీతారామపురంలోని కిచ్చాయ కుంట అటవీ ప్రాంతంలో పేకాట ఆడుతున్నారని సమాచారం రావడంతో తమ సిబ్బందితో దాడి చేయగా పేకాట ఆడుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకున్నామని వారివద్ద రూ.46,610 నగదును స్వాధీనం చేసుకుని సీజ్ చేశామన్నారు. నిందితులపై కేసునమోదు చేసి కోర్టు హాజరు పరుస్తామన్నారు.

పెళ్లితో కలిసిన ఇరు పార్టీల నాయకులు

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలో నిన్నమొన్నటి వరకు నువ్వెంతంటే.. నువ్వెంత.. అన్న తరహాలో ఉన్న ఇరు పార్టీల నాయకులు బుధవారం జరిగిన వివాహ వేడుకలలో ఒక్కటిగా ప్రత్యక్షమయ్యారు. తొలుత అది నమ్మశక్యం కానప్పటికీ సాక్షాత్తు వరికుంటపాడు మండలం ఇరువురు పంచాయతీ సర్పంచ్ పాలకొల్లు ఉమామహేశ్వరీ వివాహం నెల్లూరులోని హరనాథపురంలో బుధవారం జరిగింది. అక్కడికి ఆమె పిలుపుమేరకు ఇరు పార్టీలకు చెందిన నాయకులు హాజరయ్యారు. అందులో ఓ ట్విస్టు ఉంది. అధికార పార్టీలో వర్గ విభేదాలు భగ్గుమంటున్నాయి. ఇందులో ప్రధానమైన వర్గం ఇటీవల పార్టీకి కొంచెం దూరంగా ఉన్నప్పటికీ ఆ వర్గం మొత్తం పెళ్లికి హాజరయ్యారు. అదేవిధంగా టిడిపికి చెందిన కొంతమంది నాయకులు హాజరయ్యారు. వైసిపిలో ఓ వర్గానికి చెందిన కన్వీనర్ అంద్రా బాలగురువారెడ్డి, టిడిపి కన్వీనర్ మధుసూదన్ రావు, ఇద్దరూ కలిసి సర్పంచ్‌కు అక్షింతలు వేసి ఆశీర్వదించడం ఓ విచిత్ర సన్నివేశంగా అనిపించింది. నిన్నటి వరకు కాలు దువ్వుకున్న నాయకులు నేడు ఒక్కటిగా కనిపించడంతో ఆశ్చర్యపడినప్పటికీ అందరు కూడా సమర్మాశ్చర్యాలలో మునిగారు. ఇది ఇలా ఉండగా అధికార పార్టీలో పెద్ద వర్గంగా ఉన్న ఆ వర్గీలంతా త్వరలో టిడిపిలో చేరేందుకు సన్నాహాలు సాగుతున్నాయి. కార్యక్రమంలో జెడ్‌పిటిసి నాగేంద్ర, వైస్‌ఎంపిపి దేవరబోయిన మధు, పి.భాస్కర్ రెడ్డి, జి.పుల్లయ్య, బి.శ్రీనివాసులు, వై.వెంకటేశ్వర్ రెడ్డి, ముజే లక్ష్మీనారాయణ, నాగిరెడ్డి, ఎం.రామ్మోహన్ రెడ్డి, ఎస్.వెంకటేశ్వర్లు, హజరత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


నూతన దంపతులను ఆశీర్వదిస్తున్న నాయకులు

టైలర్స్ డే వేడుకలు


ఆత్మకూరులో..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : పట్టణంలోని టైలర్స్ అందరూ టైలర్స్ దినోత్సవం సందర్భంగా బుధవారం సత్రంసెంటర్ వద్ద నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఓల్గా టైలర్ మహబూబ్ బాషా షాప్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రభుత్వాలెన్ని మారినా ప్రోత్సాహకాలు లేకపోవడంతో దర్జీల జీవితాలు దర్జాకు దూరమవుతున్నారని తెలిపారు. ప్రత్యేకించి ప్రస్తుతం ఫ్యాషన్ రంగం విస్తరించడం అందుకు ధీటుగా రెడీమేడ్ షోరూములు ఏర్పాటుతో టైలర్స్ ఆర్థిక అభివృద్ధికి దూరమవుతున్నారని తెలిపారు. టైలర్స్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్న తమకైతే ఎలాంటి న్యాయం జరగడం లేదని టైలర్స్ వాపోయారు. గతంలో దివంగత మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి టైలర్స్ ఇళ్లస్థలాల విషయంలో సానుకూలంగా ఉన్నారని, ఆయన అకాల మరణంతో ఆ విషయం మరుగున పడిందన్నారు. ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి ఇళ్ల స్థలాల విషయంలో తమకు న్యాయం చేస్తారని ఆశిస్తున్నట్లు టైలర్లు తెలిపారు. పట్టణ టైలర్స్ అసోసియేషన్ ఓల్గా టైలర్ మహబూబ్ బాషా, మార్క్ టైలర్ గౌస్ మొహిద్దీన్, రహీం, బాబు టైలర్ ఎస్దాని బాషా, గౌరీ సుల్తాన్, టైలర్స్ ఆత్మీయులు, ఇందూరు వెంకటరమణారెడ్డి, కుడుముల సుధాకర్ రెడ్డి, లక్కు కృష్ణ ప్రసాద్, డేవిడ్ రాజు, కొండమూరి హజరత్తయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అల్లూరు : మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించి టైలర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం సీనియర్ టైలర్లను శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం కన్యకాపరమేశ్వరీ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సభలో ముఖ్యఅతిథిగా పంచాయతీ కార్యదర్శి వరప్రసాద్ హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా నవ్య అసోసియేషన్ అద్యక్షులు గోళ్ల అబ్రహం మాట్లాడుతూ మారిన ఫ్యాషన్ ప్రపంచంలో దర్జీల పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. కార్యక్రమంలో గొళ్ళ మహేష్, వెంకటేశ్వర్లు, నారాయణ, సురేష్, లక్ష్మీ, షాహబ్, వాసు, రషీద్, రజినీ, మస్తాన్, శీను, మోహన్, సువర్ణ కోటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : మండల కేంద్రంలో ప్రపంచ టైలర్స్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్వయం ఉపాధిపై జీవనం సాగించే టైలర్స్ ఏకతాటిపై పోరాటాలు సాగించినప్పుడే ప్రభుత్వ పరంగా సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ మురళీ, మైనారిటీ నాయకులు కరీం మొహిద్దీన్, ఉపసర్పంచ్ మస్తాన్ బీ, టైలర్స్ పుట్టం పెంచలయ్య, బాబా తాజ్, జిలాని పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : కావలి టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కావలి పట్టణంలోని ఎ.వి.ఎస్ కళ్యాణ మండపంలో బుధవారం 31వ టైలర్స్ వార్షికోత్స వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రమేష్, సెక్రటరీ రెహమాన్, ట్రెజరర్ వేణు మాట్లాడుతూ గత కొంతకాలంగా తమ సమస్యల పరిష్కారం నిమిత్తం పలువురు ప్రజాప్రతినిధులను విన్నవించుకోవడం జరిగిందని, వీరు ప్రభుత్వ పక్షాన తమ సమస్యలు పరిష్కరించిన దాఖలాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వార్షికోత్సవ వేడుకలలో వైసిపి రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు తరపున ఆయన ప్రతినిధులుగా నగళ్ల శ్రీనివాస్ కిరణ్, ఖాదర్ బాషా, సుధాకర్, బాలకృష్ణ, మురళి హాజరై అసోసియేషన్ ప్రతినిధులకి రూ.50వేలను విరాళంగా అందజేశారు. కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి ప్రతినిధులుగా పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు అమర వేదగిరి సుబ్బరాయుడు గుప్త, తిరువీధి ప్రసాద్, చేవూరి కిరణ్, ఆత్మకూరి రాజేష్‌లు కమిటీ సభ్యులకు రూ.30వేల విరాళం అందించారు. పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరపున పసుపులేటి వెంకటేశ్వర్లు రూ.10వేల విరాళం అందించారు. అలాగే టిడిపి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై టైలర్స్ అసోసియేషన్ తరపున ప్రతిఒక్కరూ ఓటు వేసి గెలిపించి శాసనసభకు పంపిస్తే సమస్యలను అసెంబ్లీలో గలమెత్తి ప్రస్తావించి సమస్యలు పరిష్కరిస్తానని, అలాగే భవన నిర్మాణం కూడా చేపడతానని తెలిపారు. గౌరవ అధ్యక్షులు పెంచలయ్య, గౌరవ సలహాదారులు షేక్ రఫీ, వైస్ ప్రెసిడెంట్లు మాల్యాద్రి, హరి, అల్తాఫ్, సెక్రటరీ రెహమాన్, జాయింట్ సెక్రెటరీలు అలా శ్రీనాథ్, ట్రెజరీ వేణు, ఎం.మాలకొండా రెడ్డి, మహిళ టైలర్స్ పాల్గొన్నారు.

జెవివి ఆధ్వర్యంలో సైన్స్ దినోత్సవం

ప్రజాశక్తి -నెల్లూరు : అపోలో హాస్పిటల్ వద్ద ఉన్న సర్ సివి రామన్ సైన్స్ సెంటర్‌లో జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో ఉత్సాహంగా జాతీయ సైన్స్ దినోత్సవం, జెవివి ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జనవిజ్ఞానవేదిక సంస్థ జెండాను జిల్లా గౌరవ అధ్యక్షులు కామయ్య జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలోని జెవివి కార్యాలయం వద్ద ఆవిష్కరణ చేశారు. అనంతరం అపోలో హాస్పి టల్ వద్ద ఉన్న సర్ సివి రామన్ సైన్స్ సెంటర్ లోని నోబుల్ గ్రహీత రామన్ విగ్రహానికి జెవివి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కాలేషా పూలమాల వేశారు. రాయల్ ఇంద్రజాల ప్రదర్శన (మ్యాజిక్) విద్యార్థులకు ఏంతో ఆకట్టుకుంది. కార్యక్రమంలో డాక్టర్ శ్రీనునాయక్, జిల్లా కార్యదర్శి కృష్ణారెడ్డి, మాదాల రాము, విద్యాచరణ్, ఎం.వి.చలపతి, విజయ్ కుమార్, సమతా విజయమ్మ, కృష్ణ, ప్రధాన ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి -నెల్లూరు : కొండాయపాళెంలోని నగర పాలక ప్రాథమిక పాఠశాలలో బుధవారం జాతీయసైన్స్ దినోత్సవం పురస్కరించుకొని బుల్లి శాస్త్రవేత్తలు -2024 వైజ్ఞానిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పలువురు విద్యార్థులు చిట్టి బుర్రలతో చేపట్టిన ప్రయోగాలు అబ్బుర పరిచాయి. పాఠశాల ప్రధానోపాధ్యా యుడు యం భాస్కర్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో చిన్నారులు 26 ప్రాజెక్ట్‌ను ప్రదర్శించారు. అనంతరం ప్రథమ బహుమతి సంజన, ద్వితీయ బహుమతి విష్ణు, తృతీయ బహుమతి శాశ్వత మిగిలిన 23 మందికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరీష్, రాశి పాల్గొన్నారు.

వాహనం ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-దగదర్తి : గుర్తుతెలియని వాహనం ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని జాతీయ రహదారిపై మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. సున్నపుబట్టి రాచర్లపాడు మధ్య జాతీయ రహదారి మంగళవారం అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టిడంతో మృతి చెంది నట్లు దగదర్తి ఎస్ఐ మరిడి నాయుడు తెలిపారు. మృతుడి గురించిన ఆనవాళ్లు ఏమీ లభ్యం కాలేదని మృతుడి ఆచూకీ తెలిసిన వాళ్లు ఎవరైనా ఉంటే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టంకు ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

కోళ్ల యజమానులతో కిక్కిరిసిన పోలీస్ స్టేషన్

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : మండలంలోని పాపిరెడ్డిపాలెం గ్రామంలో గత కొంతకాలం నుంచి కోళ్ళు, పొట్టేళ్లు చోరికి గురవుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో దొంగతనాలపై గ్రామస్తులు నిఘాపెట్టి దొంగలను పట్టుకొని పోలీసులకు అప్పగించారు. పోలీసుల అదుపులో కోళ్ల దొంగలున్నా రన్న సమాచారం తెలుసుకున్న కోళ్ల యజమానులు భారీ సంఖ్యలో బుధవారం పోలీసు స్టేషన్ చేరుకున్నారు. కోళ్ళు చోరీ కేసును నమో దు చేయనీకుండా కొందరు "పెద్ద మ నుషులు పోలీసులపై ఒత్తిడి తెస్తు న్నట్లు తెలిసింది. కోళ్ల దొంగ లను విడిచి పెట్టేందుకు పోలీసులు ససేమిరా అంటున్నారు. ఈ నేప థ్యంలో కోళ్ల యజమానులకు, పెద్ద మనుషులకు మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. దొంగలను ఎలా వెనుకేసుకొస్తారంటూ గ్రామస్తులు పెద్ద మనుషులను నిలదీశారు. ఈ కోళ్ల దొంగల ముఠాలో వివిధ గ్రామాలకు చెందిన 10 మంది వరకు యువకులున్నట్లు సమాచారం. పోలీసుల సమగ్ర విచారణలో ఈ ముఠా ఎక్కడెక్కడ దొంగతనాల కు పాల్పడిందో తెలియాల్సి ఉంది.

ఆలయంలో విగ్రహ ప్రతిష్ట

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని నందవరం గ్రామంలో శ్రీ విశాలాక్షి సమేతా శ్రీ విశ్వేశ్వరస్వామి దేవాలయంలో బుధవారం నిర్వహించిన విశేష పూజల్లో ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి పాల్గొన్నారు. విశ్వేశ్వరస్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట, నవగ్రహ ప్రతిష్ట, జీవధ్వజ, కుంభాభిషేక, నాగప్రతిష్ట కార్యక్రమాలను గత శనివారం నుండి నిర్వహిస్తూ బుధవారం ముగించారు. ఈ ప్రతిష్టా మహోత్సవాల అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి హాజరై ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డికి అర్చకులు ఆలయ సాంప్రదాయం ప్రకారం పూర్ణకుంభంతో ఆహ్వానం పలికారు. మేకపాటి కుటుంబసభ్యులు కర్తలుగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

సమాచారమిస్తే అవినీతిని వెలికితీస్తా..



ప్రజాశక్తి-వరికుంటపాడు : రెవెన్యూలో జరిగిన అవినీతి వెలికి తీసేందుకు సమాచార హక్కు చట్టంతో అడిగిన సమాచారం ఇస్తే భారీ అవినీతి బయట పడుతుందని తాతపూడి రాజశేఖర్ కోరారు. మండలంలోని వేంపాడు గ్రామంలో ఇటీవల రెవెన్యూలో అవకతవకలో జరుగుతున్నట్లు విమర్శలు గుప్పుమంటు న్నాయి. ఎటువంటి ఆధారాలు లేకుండా అధికారులను నిలదీయాలంటే కష్టమైన పరిస్థితిగా మారిందని, అందుకోసమని వేంపాడు గ్రామానికి చెందిన వ్యక్తిగా తాతపూడి రాజశేఖర్ 15వ తేదీన సమాచార హక్కు చట్టంతో సమాచారం కోరానని, సర్వే నెంబర్లు 1,2,3,4 లకు సంబంధించి ఫసలీలు 1బి, అడంగల్, 2006 నుండి 2024 వరకు వివరాలు అడిగి ఉన్నారు. ఈ వివరాలను సంబంధిత అధికారులు స్పందించి త్వరత గతిన సమాచారం ఇప్పిస్తే జరిగిన భారీ అవినీతి బట్టబయలు పడే అవకాశం ఉందని ఆయన అవేదన వ్యక్తం చేశారు.